
1973 దీపావళి సినిమా కథల పోటీలో రూ. 500 బహుమతి పొందిన సినీ కథ

# నీలాంటి ఒకరు

అనిపిష్ణు



దొరక అఫీసు — వివరాలు అనవసరం. ఆఫీసరు గదిలో. ఆఫీసరు ముందు లక్ష్మీపతి కూర్చుని వున్నాడు. ఇంటర్వ్యూ జరుగుతోంది.

"ఏ పేరు" అన్నాడు ఆఫీసరు

"లక్ష్మీపతి నా పేరులో పేరెడీ వుంది. నేను అతి పేదవాడిని. స్కాలర్‌షిప్పు మీద వారాలు చేసుకుని చదివి బి ఎ పాస య్యేను ఫస్టు క్లాస్. రెండేళ్ళయింది. ఇంత వరకూ ఉద్యోగంలేదు. ఎన్నోచోట్ల ప్రయత్నించేను రాలేదు. ఉద్యోగం లేకపోతే బ్రతకలేను" అన్నాడు లక్ష్మీపతి

తన అర్హతలు చెప్పేడు. తన ప్రవర్తన వల్ల సంతృప్తి ప్రకటించిన పెద్దల సర్టిఫికెట్లు చూపించేడు.

ఆఫీసరు కుర్రవాడు. గుణవంతుడు. యోగ్యుడు. లక్ష్మీపతి ఆఫీసరుకి నచ్చేడు. మరుక్షణంలో సెనోని పిలిచారు. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌ను డిక్టేటు చేస్తున్నాడు లక్ష్మీపతి కళ్ళలో వెయ్యి జ్యోతులు వెలుగుతున్నాయి.

అంతలో— ఆఫీసరు టేబిల్ మీద ఫోన్ మోగింది. ఎత్తుకున్నారు. అయిదు నిమిషాలు తొట్రుపాటుతో మాట్లాడేడు. ఆ ఉద్యోగం ఒక కుర్రాడి కివ్వనెన్నాడు. అతను గ్రాడ్యుయేటూ. యోగ్యుడూ అని కూడా అన్నాడు ఆరోనిమిషంనుంచి ఆఫీసరు మాటలాపి ఫోన్లో వింటున్నాడు. క్షణ

క్షణం ఆఫీసరు మొహం కళావిహీనం కావడం లక్ష్మీపతి పసిగట్టేడు భయపడుతున్నాడు ఆఫీసరు ఫోన్ పెట్టి మొహమ్మీద పట్టిన చిరుచెమటను తుడుచుకున్నాడు సెనోని వెళ్ళిపొమ్మన్నాడు హీనస్వరంతో లక్ష్మీపతితో చెప్పేడు

'అయాం సారీ. సో సారీ. పేరుకి ఆఫీసర్నే. కొన్ని అజాతశత్రుల చేతుల్లో బొమ్మను నాకు చాలా ఫోన్‌కాల్స్ వస్తుంటాయి కొన్ని కాల్స్‌ని నేను గౌరవించాలి. ప్రభుత్వంలో పలుకుబడి వున్న ప్రతి మనిషికి నేను బానిసను వ్యక్తిత్వం ఈ ఉద్యోగం రాకముందు - వుండేది. ఇప్పుడు లేదు వుంచుకుంటే కష్టాలు కొని తెచ్చుకున్నట్టవుతుంది చూస్తూ చూస్తూ ఈ సుఖాన్ని జారవిడుచుకోలేను మీకిచ్చిన ఉద్యోగం పోయింది అది వేరే మనిషికి_యోగ్యత అనవసరం_ఇవ్వాలి ఇస్తాను గుడ్‌బై మై డియర్ ఫ్రెండ్. ప్లీజ్ ... గో."

లక్ష్మీపతి లేచి నించున్నాడు. రెండు చేతులూ జోడించేడు. మనసులో సుళ్ళు తిరుగుతున్న భావాన్ని స్పష్టంగా చెప్పేడు.

"నాకు ఉద్యోగం పోయినందుకు బాధ లేదు. మీ మీద జాలిగా వుంది. ఫోన్‌కున్న విలువ మనిషికి లేదు సార్ మీ ఫోన్‌కి గోల్డ్ మలామ్ చేయించండి అది చెక్క ముక్క కాదు. ఒక జీవితాన్ని నిలబెట్టే బంగారపు కణిక. వస్తాను సార్ .... నమస్కారం'

_లక్ష్మీపతి ఉద్యోగ ప్రయత్నాలు విరమించలేదు. చాలా ఆఫీసులు తిరుగుతున్నాడు. ఫలితం కనిపించడం లేదు. నిరాశా, నిరుత్సాహం అధికమవుతున్నాయి అద్దె గదివేపు నడుస్తున్నాడు.

పెద్ద ఆవరణలో ఆరేడు కొంపలు కట్టించి,వాటిని అద్దెకివ్వడం ఒక వ్యాపారం. లోకనాథం ఆ వ్యాపారం చేస్తున్నాడు. అతను ఒకే చోట కట్టించిన ఆరేడు కొంపలూ హిందూదేశానికి ప్రతినిధులు. ఒక్కో కొంపలో ఒక్కో చరిత్ర. ఆ కొంపల్లో ఒక చిన్నగదిలో లక్ష్మీపతి అద్దెకుంటున్నాడు. గదికొచ్చి, మంచినీళ్ళు తాగి, ఒక బౌండ్ పుస్తకం తీసేడు. దాన్లో ఆ రోజు జరిగిన ముఖ్యాంశాలు రాసుకున్నాడు. రాయడం పూర్తయిన తర్వాత పుస్తకం మూసేడు. తలెత్తి చూసేడు. ఎదట_ఇంటి యజమాని లోకనాథం నిలబడి వున్నాడు.

"ఏమిటయ్యా రాస్తున్నావ్?"

"ఆత్మకథ నా కథ రాసుకుంటున్నాను"

లోకనాథం నవ్వేడు చాలా అసహ్యంగా. ఎగతాళిగా వుందా నవ్వు లక్ష్మీపతి తలవంచుకున్నాడు నవ్వు పూర్తయిన తర్వాత. లోకనాథం లక్ష్మీపతిని తిట్టేడు. ఈ బోడిరాతలు డబ్బులిస్తాయా? ఇవ్వవు. డబ్బు గడించని ఏ పని చేసినా పాపమే అద్దెకట్టుకోలేని వెధవ్వి నీకీ రాతెందుకు? ఉద్యోగం వస్తుందన్నావ్ అదీ రాదు. ఉద్యోగ ప్రయత్నం మాని జేబులు కత్తిరించడం ప్రారంభిస్తే నాలుగేళ్ళలో ఇలు కట్టించేవచ్చు. కత్తిరిస్తే పట్టుబడి నేను పెడతాను మంచిరోజు చూసుకుని వృత్తి మొదలెట్టు. అంటూ చాలా నీచాతినీచంగా మాట్లాడేడు ఇవాళ సాయంత్రం అద్దెకట్టకపోతే మెడపెట్టి గెంటవలసి వస్తుందని అల్టిమేటమ్ యిచ్చాడు వెళ్ళిపోయేడు.

లక్ష్మీపతి కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి. గదికి తాళంవేసి బయటకు వచ్చాడు అద్దె కొంపల్లోని జనం లక్ష్మీపతిని చుట్టుముట్టేశారు ఏంజరిగిందనిఅడిగేరు తానేమిచెప్పకపోయినా జనమే తలో మాటా (ఊహించి) అన్నారు వాళ్ళన్న ప్రతిమాటకీ "అవును అలాగే జరిగింద"ని సమాధానం చెప్పేడు లక్ష్మీపతి కొందరు ఓదార్చేరు (నిజంగా కాదు. మాటల్లో మాత్రమే). కొందరు నవ్వుకున్నారు.

లక్ష్మీపతి తన కష్టాలతో పాటు _ ఈ చిన్ని ప్రపంచంలో కాపురముంటున్న వివిధ రకాల మనుషుల్ని వాళ్ళ మనస్తత్వాల్ని కూడా ఓర్చుకోడం నేర్చుకు

# 1973 దీపావళి సినిమా కథల పోటీ బహుమతుల వివరాలు

500 రూ.

**"నీలాంటి ఒకరు"**

— ఆదివిష్ణు
మచిలీపట్నం

500 రూ.

**"కుంకుమ పూలు"**

— బొమ్మ హేమాదేవి

500 రూ.

**"పెళ్ళి పరీక్ష"**

— వెలమకన్ని మురళీకృష్ణ
బాపట్ల

200 రూ.

**"తప్పెవరిది"**

— ఎస్. ఎల్. కళ్యాణి
మద్రాసు

200 రూ.

**"ప్రేమ బంధం"**

— పోల్కంపలి శాంతాదేవి
వనపర్తి (మహబూబ్‌నగర్ జిల్లా)

200 రూ.

**"దొంగలు-దొరలు"**

రావిళ్ళ మాలకొండయ్య చౌదరి
పాలకొల్లు



## నీలాంటి ఒకరు

న్నాడు. రానురాను తనలో సహనం చచ్చిపోతున్నట్టు గమనిస్తున్నాడు.

అతను రోడ్డు మీదికి వచ్చేడు రోడ్డు ప్రక్కన చిలక జోస్యం చెబుతున్నాడొకడు. అతన్ని చూడగానే తన జాతకం ఎల్లా వుందో తెలుసుకోవాలనుకున్నాడు. వెళ్ళి అతని ముందు కూర్చున్నాడు పది పైస లిచ్చి ఆత్రంగా చూస్తున్నాడు.

చిలక కార్డు లాగింది. కార్డు చూసి జోస్యం చెప్పేడు. లక్ష్మీపతికి. అతని రాబోయే పుట్టింరోజున ఒక గొప్పమార్పు జరుగుతుందన్నాడు. అది మేలో. కీడో చెప్పలేకుండా వున్నానన్నాడు.

"రేపే నా పుట్టింరోజు" అన్నాడు లక్ష్మీపతి. అయితే రేపే అది అనుభవానికి వస్తుందన్నాడు చిలక మనిషి లక్ష్మీపతి లేచేడు కాలుని జాడించి నడుస్తున్నాడు.

ఊరంతా – తిరిగి తిరిగి చీకటి పడుతున్న వేళకి గదివేపు బయలుదేరేడు. చీకటి పడుతున్న శుభ సందర్భాన నగరం అలంకరణలు చేసుకుంటోంది

లక్ష్మీపతి గదికి చేరుకున్నాడేగాని గదిలోకి వెళ్ళలేదు. గదిముందు పచార్లు చేస్తున్న లోకనాథాన్ని చూసి ఆగిపోయేడు. అతనిచ్చిన అల్టిమేటమ్ గుర్తుకొచ్చింది. అద్దెకొంపల్లో వున్న చిన్న ప్రపంచం తన శరీరం తూట్లుపడేలా అనే ఎగతాళి మాటలూ– చూసే చూపులూ గురుకొచ్చేయి లక్ష్మీపతి భయపడ్డాడు లోకనాథానికి కనిపించకుండా అక్కడ్నుంచి తప్పుకున్నాడు కొంత దూరం నడిచి ఆ తర్వాత పరుగు ప్రారంభించేడు నగరం లోకి–రాత్రిలోకి.

రాత్రి ఆ నగరం చాలా బిజీగా వుంది. అటు సామాన్యుడ్నీ. ఇటు ఖరీదైన మనిషినీ అలంకరించేందుకు సర్వసన్నాహాలతో మిడిసిపడిపోతోంది నగరం

పరుగువల్ల కలిగిన అలుపుతో లక్ష్మీపతి ఒకచోట ఆగిపోయాడు ఆగి చూసేడు ఒక్కపక్క సినిమా హాల్సూ- మరోపక్క బారూ. ఒక పక్క ఖరీదైన హోటళ్ళూ క్లబ్బులూ – ఇంకోపక్క ఎమ్యూజ్మెంట్ పార్కులూ- వీటన్నింటికి ఎగబడే మనుషులు. వాటికోసం వాళ్ళు వెచ్చించే డబ్బూ వగైరా–ఇవన్నీ తలచి లక్ష్మీపతి నిట్టూర్చేడు.

ఇంత నగరంలో తానొక్కడే దౌర్భాగ్యుడు. తానొక్కడే ఏ ఆనందానికీ నోచుకోని దురదృష్టవంతుడు. తానొక్కడే.... తానొక్కడే.... "ఛీ... ఛీ.... వెధవ బ్రతుకు. కాసేపు నిశ్చింతగా విశ్రాంతి పొందడానిక్కూడా వీలేని పాడు బ్రతుకు" అనుకున్నాడు


అతనికి ఆకలేసింది జేబులో చెయ్యి పెట్టేడు రూపాయి కాగితం దొరికింది. చివ్రరూపాయి. అది తీసుకుని దానిమీద– చివ్రరూపాయి. నిరుద్యోగి – అని రాసుకుని – దాంతో బఠాణీలు కొనుక్కున్నాడు. దగ్గర్లో ఒక పెంకుటిల్లు కనుపించింది. ఆ ఇంటి అరుగుమీద కూచుని ఒక్కో బఠాణీ తింటున్నాడు....

బఠాణీలు అయిపోతూండగా–ఆ ఇంట్లో ఒక వింతైన అల్లరిని అతను పసిగట్టేడు·

ముసలి మొగుడు. కుర్ర పెళ్ళాం అతనికి నాలుగో పెళ్ళి–ఆమెకు రెండో పెళ్ళి. ఆమె టీచరుద్యోగం చేస్తోంది. ఆమెను చదివించి ఆ ఉద్యోగం వేయించేడు మొగుడు. వాళ్ళిద్దరూ ఆ రాత్రి తియ్యగా గడపాలి కానీ. గడపలేరు. వయసుతో పాటు వాళ్ళ మనసులూ అనుకూలంగా లేవు ఆమెకు తన భర్త మొదటి ముగ్గురు పెళ్ళాలూ గుర్తుకొస్తారు (ఇప్పుడు వాళ్ళెవరూ లేరు– చచ్చిపోయేరు) అతనికి ఆమె మొదటి మొగుడు (ఇప్పుడెక్కడున్నాడో తెలీదు) గుర్తుకొస్తాడు. వాళ్ళ వివరాలు చెప్పుకోడం ప్రారంభించి గొడవ పడతారు. అదొక యుద్ధంలా పరిణమిస్తుంది. ఆ రకమైన యుద్ధంలో వాళ్ళిద్దరూ అలిసిపోయి నిద్రకుపక్రమించేరు పడుకునేముందు ఆమె అడిగింది "నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావని?" దానికి అతనన్నాడు–"నా బతుక్కి సువ్వొక పెట్టుబడివి ఈ వయసులో నన్ను పోషించేందుకు వెనకా ముందూ ఎవరూ లేరు. అందుకే నిన్ను చేసుకున్నాను చదివించేను. ఉద్యోగం వేయించేను. నన్ను పోషించు. అది నీ కర్తవ్యం. నేను బతకాలి– అంతే. నిద్రపో." ఆమె ఏడుస్తూ నిద్రపోయింది.

ఆ అరుగుమీద లక్ష్మీపతి కూడా నిద్రలోకి జారుకున్నాడు. నిద్ర అతనికొక అందమైన కలని ప్రసాదించింది. కలలో అతను మరీంత అందంగా వున్నాడు. స్కూటరు మీదున్నాడు. ఏడంతస్తుల ఆఫీసు ముందు స్కూటరు ఆగింది. ఆ ఆఫీసులో అతనిది మంచి ఉద్యోగం. మర్యాదగల ఉద్యోగం. అది పూర్తయిం తర్వాత స్కూటరుమీద ఇంటికి వచ్చేడు.

## న్యాయ నిర్ణేతలు



శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు



శ్రీ కె. ప్రత్యగాత్మ



శ్రీ వి. బి రాజేంద్రప్రసాద్

భార్య తనకోసం ఎదురుచూస్తోంది ఆమె అతన్ని ప్రేమగా రిసీవు చేసుకుంది కాఫీ ఇచ్చింది. ఇద్దరూ ముస్తాబై స్కూటరెక్కేరు అందంగా పాడుకుంటూ షికారు బయలుదేరేరు. పాట చివర్లో స్కూటరుకి ఘోరమైన ఏక్సిడెంట్ జరిగింది. లక్ష్మీపతి కెవ్వున అరిచేడు.

కల చెరిగిపోయింది. కళ్ళు విప్పి చూసేడు. దడదడలాడే గుండెల్ని చేత్తో రాసుకున్నాడు కలలో కూడా తన జాతకం ఆనందమయం కానందుకు విసుక్కున్నాడు.

రాత్రి తెలవారబోతోంది.

నగరం నడిబొడ్డు మీద పెద్ద క్లాక్ టవరుంది. నాలుగైదు తాటిచెట్లంత ఎత్తుంటుంది టవరు దానిమీద పెద్ద గడియారం. అది కొట్టే గంటలు నగరంలో చాలా భాగం వరకూ వినిపిస్తుంది. టవరు ఎక్కి నిలబడితే ఊరు ఊరంతా కనిపిస్తుంది.

క్లాక్‌టవరీ నుంచి నాలుగు గంటలు వినిపించేయి. లక్ష్మీపతి లేచి నిలబడ్డాడు. ఈవేళప్పుడు లోకనాథం తన గది దగ్గర వుండడనుకున్నాడు. ఇల్లా ఎన్నాళ్ళు లోకనాథాన్ని తప్పించుకు తిరగాలో, ఎన్ని అరుగులమీద నిద్రలు పోవాలో, ఎన్నాళ్లు ఈ బాధలను భరించాలో అతనికి తట్టింది కాదు. కోపం వచ్చింది. విసురుగా నడుస్తున్నాడు. అశాంతితో నడుస్తూ దార్లో అతనో నిర్ణయానికి వచ్చేడు. ఆత్మహత్య చేసుకోవాలి!

గదికి వచ్చేడు. అందరూ నిద్రపోతున్నారు. గది ముందు లోకనాథం లేడు. తెలవారితే మళ్ళీ వస్తాడు. చిన్ని ప్రపంచం మేల్కొంటుంది. వాళ్ళ సమక్షంలో లోకనాథం తనని తిట్టిపోస్తాడు. అవమానిస్తాడు. ఇవేమి జరక్కముసుపే, ఆత్మహత్య చేసుకోవాలి. అవమానాలకూ, కష్టాలూ కన్నీళ్ళకూ, అసహ్యమైన ఈ బ్రతుక్కీ దూరమైపోవాలి.

తాళం తీసేడు. గదిలోకి వెళ్ళి గడియ పెట్టుకున్నాడు. తలుపులమీదవాలి గదంతా చూసేడు. ట్రంకుపెట్టె, మాసిపోయిన బట్టలూ. పాతకూజా-దానిమీద సత్తుగ్లాసు, కొన్ని పాతపేపర్లు ఎన్నాళ్ళయిందో గది ఊడ్చి...

స్నానం చేసేడు. శుచిగా వున్నాడు. కొత్తబట్టలు కట్టుకున్నాడు. కుంకుమబొట్టు

## మా మాట

ఇంతవరకు ఎవరూ నిర్వహించని ఈ కొత్త రకం సినిమా కథల పోటీకి 3039 కథలు వచ్చాయి. వివిధ రచయితలు, వివిధ రంగాల నుంచి, ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న ఈ పోటీకి, తెలుగు సంచలనచిత్ర సారథులు శ్రీయుతులు దుక్కిపాటి మధుసూదనరావు, ప్రత్యగాత్మ, వి. బి. రాజేంద్రప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, సకాలంలో తమ నిర్ణయాలను అందజేశారు. వారికి మా కృతజ్ఞతాభివందనాలు! ఈ పోటీలో, ఉత్తమ బహుమతి పొందిన మూడు కథలలో ఒకటైన శ్రీ అనిశెట్టి రచన "నీలాంటి ఒకరు", అప్పుడే ఒక ప్రముఖ చిత్రనిర్మాణ సంస్థ స్వీకరించడం ఈ ప్రయోగ విజయానికి ఒక మచ్చుతునక. బహుమతి పొందిన కథలు అరింటితోపాటు, సాధారణ ప్రచురణకు ఎన్నికైన మంచి కథలను యీటు పాఠకుల ఆనందం కోసం, అటు పరిశ్రమకు తోడ్పడే సదభిప్రాయంతో, వరుసగా కొంత కాలంపాటు ప్రచురింప నిశ్చయించాము. ప్రచురించిన కథలపై పర్యవేక్షకులూ ఆయా రచయితలవే. ఈ సినీ కథలకు సుప్రసిద్ధ చిత్రకారులు, సినీ దర్శకులు శ్రీ బాపు చిత్రరచన చేసారు. ఈ పోటీ విజయవంతం కావడానికి తోడ్పడిన రచయితలకు, రచయిత్రులకు, న్యాయనిర్ణేతలకు అభిమానులకు మా వందనాలు.

— ఎడిటర్



పెట్టుకున్నాడు. దేవుడుముందు నిలబడ్డాడు చేతులు జోడించేడు.

క్లాక్‌టవరు ఆరు గంటలు కొట్టింది.

"రేపీవేళకు ఈ ఆరు గంటలు నాకు వినిపించకూడదు. రేపుదయం నే చూడకూడదు. ఇవాళ నా పుట్టినరోజు. ఇవాళే నే చచ్చేరోజుగా చెయ్యి. లోగడ నువ్వు నాకు చాలావిషయాల్లో అనుకూలించలేదు-నిన్నందుకు తిట్టను. కనీసం, ఈ విషయంలోనైనా సహకరించి నాచేత గౌరవం పొందు. లేకపోతే నీ మర్యాదా దక్కదు. సెలవు" అన్నాడు.

ఉరికి ఏర్పాట్లు చేసుకుందామనుకున్నప్పుడు అతని కంటికి 'ఆత్మకథ' పుస్తకం కనిపించింది. అది చేతుల్లో వుంచుకుని దేవుడితో అన్నాడు-

"ఏ ముహూర్తాన ఈ ఆత్మకథ రాయడం ప్రారంభించేనోగాని, దీన్లో ఓ ఏ పేజీ చదువు అన్నీ కష్టాలే! సుఖం దొరక్కపోతుందా అనే ఆశతో పేజీలు నింపేసుకుంటూ వచ్చేను. అప్పుడే మూడొంతులు పేజీలు పూర్తయిపోయేయి. సుఖం మాత్రం ఎండమావై పోయింది. మిగతా పేజీలు నింపే ఓపిక లేదు ఆ ప్రయత్నం చేసినా కన్నీళ్ళు, కష్టాలే రాయాలి. అవమానాలూ, అనాదరణా ఇవే రాయాలి. చేదు బ్రతుక్కి ఇన్ని పేజీలు వృధాచేయడం నాకిష్టంలేదు. ఈ పుట్టినరోజుతో ఆత్మహత్య చేసుకుని నా ఆత్మకథకి చుక్క పెట్టేస్తున్నాను"


అవే ముక్కలు ఆత్మకథలో ఒక పేజీ మీద రాసేడు. సంతకం పెట్టేడు. పుస్తకం కింద పెట్టి గుంజకి తాడు బిగిస్తున్నాడు.


అక్టోబరు సంచికలో ఎన్. ఆర్. నంది
"మనిషి చావకూడదు" నవల
చదవండి!
స్వాతి
సచిత్ర మాసపత్రిక
గవర్నరుపేట, విజయవాడ-520002

# నెర్వి టా ల్

గత ఇరువది సంవత్సరములుగా "నెర్వ్యటాల్" యోగమును రూపొందించి, అభివృద్ధిపరచిన డాక్టర డి. ఎల్. నారాయణగారి "నెర్వ్యటాల్" లేబిల్‌పై "ఇండియన్ మెడిసిన్ (S) హౌస్" అని యుండును. I·M·H అచ్చు మూతలతో ఈ (S) మార్కు లేని "నెర్వ్యటాల్" మావి కావు. డూప్లికేట్సు. మా ఖాతాదారులు గమనించ ప్రార్థన.

ఇండియన్ మెడిసిన్ (సేల్స్) హౌస్. విజయవాడ-2.



డిస్ట్రిబ్యూటర్లు
ప్రగతి ఏజన్సీస్, పులిపాటివారి వీథి, విజయవాడ—1.


# నీలాంటి ఒకరు

ఆ పక్క ఇంట్లో గొడవ జరుగుతుంది. ఒక గుమస్తా తన భార్యని కాఫీ అడిగేడు. ఆవిడ లేదూ అన్నది. పొద్దున్నే దరిద్ర గొట్టు మాట "లేదూ" ఏమిటని విసుక్కున్నాడు. బతుకులే దరిద్ర గొట్టువైనప్పుడు మాటకేమొచ్చిందని ఎదురు చెప్పిందా ఇల్లాలు. చిలికి చిలికి గాలివాన వుతోంది....

లక్ష్మీపతికి ఉరి ఏర్పాటయింది. ఒక కుర్చీని లాక్కుని ముడికి కిందగా వేసుకున్నాడు. కుర్చీ ఎక్కుతున్నాడు.

పక్కింట్లో మొగుడూ, పెళ్ళాల పోట్లాట ఒక స్టేజికి వచ్చి నిలబడింది. మొగుడు రైలు కిందపడ చస్తానని ఇంట్లోంచి పరుగెత్తాడు. పెళ్ళాం నూతిలో పడతానని నడిచింది. పిల్లలు అమ్మా. నాన్నంటూ ఏడుస్తున్నారు. ఇరుగింటి పొరుగింటి వాళ్ళు విడ్డూరం చూస్తున్నారు.

లక్ష్మీపతి ఉరి ముడిలోకి తల పెట్టేడు. తాడు సరిచేసుకున్నాడు. దేవుడికి ఆఖరి నమస్కారం చేసేడు. కాలితో కుర్చీని తన్నబోయేడు. దబ్‌మని శబ్దమైంది. ఆ తర్వాత దబదబా శబ్దమవుతోంది. తలుపు పగిలిపోయే విధంగా తలుపుని గుద్దుతున్నారు. గడియ విరిగిపోయి తలుపులు తెరుచుకున్నాయి.

లోపలికి లోకనాధం వచ్చేడు. లక్ష్మీపతి స్థితి చూసి లబోమంటూ గుండె కొట్టుకున్నాడు. ఆ ప్రయత్నం నుంచి అతన్ని తప్పించేడు. అతన్ని తనివిదీర బుద్ధిచెప్పినట్టు తిట్టేడు. పచ్చటి కొంపల్లో ఈ దిక్కుమాలిన ప్రయత్నంచేసి నా వ్యాపారాన్ని మంటగలపా లనుకున్నావా? నువ్వు బలవంతంగా చస్తే ఇంకోడు ఈ ఇళ్ళల్లో అద్దెకు రావడానికి ఒప్పుకుంటాడా? చావా లనుకుంటే గంగలో దూకి చావు. పో... అని మెడపట్టుకు గెంటేడు. లక్ష్మీపతి తలొంచుకు పోతున్నాడు.

లక్ష్మీపతి వొదిలేసిన ట్రంకు పెట్టె, పాత బట్టలూ వగైరాలకు ధరకట్టి దక్కిందే దక్కుడని—సంతృప్తిపడుతున్నాడు లోకనాధం.

(ఇంకా వుంది)